4

# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం । 16 ఆగస్టు 2025 । ■ 13 పేజీలు



## 79 మీటర్ల జాతీయ జెండాతో ఆకట్టుకున్న విద్యార్థుల ర్యాలీ

■ ఇంటింటా, వాడవాడనా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా ■ పతాకావిష్కరణ చేసిన ప్రముఖులు ■ కనువిందు చేసిన కళాకరులు, విద్యార్థుల నృత్యాలు

■ ఆకట్టుకున్న వివిధ శాఖ శకటాలు ■ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు ■ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు కృషి చేయాలని నేతల పిలుపు

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఆయా జిల్లాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలకు శుభారంభం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిరంగాల్లో వడివడిగా ముందుకు సాగుతున్న ఆదిలాబాద్ సర్వతోముఖాభివృద్ధి దిశగా వెళ్తుందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జెండా విష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు దేశానికే తలమానికంగా నిలిచాయన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కార్యచరణ చేపట్టామని, ఆరు గ్యారంటీ స్కీమ్‌లను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు. అదే విధంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు హాజరైన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ మాట్లాడుతూ అమరవీరులు, కుమ్రంభీం స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

-ప్రభాత సమాచారం న్యూస్ నెట్‌వర్క్

# మురిసిన మువ్వన్నెలు

అంబరాన్నంటిన త్రివర్ణ పతాక సంబురం



- సమగ్ర వార్తలు, దృశ్యాలు లోపలి పేజీల్లో

ఆదిలాబాద్‌లో జెండా వందనం చేసి ప్రసంగిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నిర్మల్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, రాజయ్య, మంచిర్యాలలో వేణుగోపాల్, ఆసిఫాబాద్‌లో బండ ప్రకాష్



ప్రజాపాలనతో

## ప్రగతి పథం వైపు

■ గ్యారంటీ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

■ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



జిల్లా అభివృద్ధికి

## తోడ్పడాలి

■ అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

■ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య



ప్రజా సంక్షేమమే..

## ప్రభుత్వ ధ్యేయం

■ అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు

■ ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్



## సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన

■ ఇది ప్రజా ప్రభుత్వం ■ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



02

## చిరు వ్యాపారులకు అండగా 'ముద్ర'

చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి వారి ఆర్థిక ప్రగతికి ఉపకరించే కేంద్రప్రభుత్వ పథకం 'ప్రధానమంత్రి ముద్ర యోజన' బ్యాంకర్ల సహాయ సహకారాలతో ప్రజల మన్న నలు పొందుతోంది. జిల్లాలోని అన్ని బ్యాంకులు ముందుకు వచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేస్తే వ్యాపారుల ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పాటు అందేది. కొన్ని బ్యాంకులు మొక్కుబడిగా రుణాలు మంజూరు చేస్తుండటంతో ప్రభుత్వ పథకం లక్ష్యం సంపూర్ణం కావడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కుకొని బతుకులు బుగ్గిపాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు ఆర్థికంగా తోడ్పాడుటునందించే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి ముద్ర యోజన' పథకాన్ని ప్రారంభించింది. సేవారంగం, ఉత్పత్తి రంగాలకు చెందిన వ్యాపారస్థులకు అవసరమైన రుణాలు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

విధి నిర్వహణతో పాటు

## సేవా కార్యక్రమాలు

■ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి ■ డీఎఫ్ఓ నీరజ్..



02

విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎఫ్‌డీవో దేవిదాస్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో సుశాంత్ సుఖదేవ్‌తో కలిసి రక్తదానం చేశారు.

లైంగిక దాడి కేసులో నిందితుడి వివరాలందిస్తే

## భారీ బహుమతి

యాచక వృత్తి చేసుకుంటూ రోడ్డు పక్కన రాత్రుళ్లు నిద్రించే 78 ఏళ్ల వృద్ధురాలిపై ఈ నెల 8న అత్యాచారం జరిగినట్లు బాధితురాలు పేర్కొన్న మేరకు నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి పోలీసు శాఖ భారీ బహుమతి అందజేస్తుందని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఒక ప్రకటన విడుదల చేస్తూ సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు అతని చిత్రాలున్న గోడప్రతులను శుక్రవారం విడుదల చేశారు. నిందితుని ఆచూకీ తెలిపిన వారికి భారీ బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు.

వివరాలు 13లో



# చిరు వ్యాపారులకు అండగా 'ముద్ర'

- రుణాలు అందించడంలో బ్యాంకర్ల సేవలు భేష్
- రుణాల మంజూరులో టీజీబీ ముందంజ
- 32 శాతం రుణాలతో వ్యాపారుల పక్షపాతిగా పేరు
- ఆర్థిక స్వావలంబన దిశగా వ్యాపారులు






**మంచిర్యాల, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి వారి ఆర్థిక ప్రగతికి ఉపకరించే కేంద్రప్రభుత్వ పథకం 'ప్రధానమంత్రి ముద్ర యోజన' బ్యాంకర్ల సహాయ సహకారాలతో ప్రజల మన్ననలు పొందుతోంది. జిల్లాలోని అన్ని బ్యాంకులు ముందుకు వచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేస్తే వ్యాపారుల ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పాటు అందేది. కొన్ని బ్యాంకులు మొక్కుబడిగా రుణాలు మంజూరు చేస్తుండటంతో ప్రభుత్వ పథకం లక్ష్యం జిల్లాలో సంపూర్ణం కావడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కుకొని బతుకులు బుగ్గిపాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులకు ఆర్థికంగా తోడ్పాడుటునందించే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి ముద్ర యోజన' పథకాన్ని ప్రారంభించింది. సేవారంగం, ఉత్పత్తి రంగాలకు చెందిన వ్యాపారస్థులకు అవసరమైన రుణాలు అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా చిరు వ్యాపారులు సమీపంలోని బ్యాంకుల్లోనే ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణం పొందే వెసులుబాటు కల్పించింది. అయితే జిల్లాలో మాత్రం ఈ పథకం ఆశించిన స్థాయిలో లక్ష్యం చేరడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పలువురు బ్యాంకర్లు అర్హులైన వ్యాపారులకు రుణాలు పంపిణీ చేయడంలో అనవసరమైన మెలికలు పెడుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**మూడు విభాగాల్లో రుణాలు మంజూరు..**
ముద్ర యోజన కింద శిశు, కిషోర్, తరుణ్ విభాగాల్లో రైతులకు రుణాలు అందించాల్సి ఉంది. వీటిలో శిశు పథకం కింద 50వేల రూపాయలు, కిషోర్ పథకంలో ఐదు లక్షల రూపాయలు, తరుణ్‌లో భాగంగా పది లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేస్తారు. ఆయా విభాగాల్లో అర్హతగల వ్యాపారులు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంది. అయితే కొన్నిచోట్ల బ్యాంకర్లు నిర్ణయించిన మేరకు పూర్తిస్థాయిలో రుణం మంజూరు చేయడం లేదని తెలుస్తోంది. శిశు పథకం కింద రూ. 50వేలు రుణం ఇవ్వాల్సి ఉండగా కొన్ని బ్యాంకులు మాత్రం రూ. 25వేల నుంచి 30వేల వరకే ఇస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కిషోర్, తరుణ్ పథకాల్లోనూ అదే పద్ధతి అవలంభిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో అన్ని రకాల బ్యాంకుల శాఖలు 28 వరకు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం లో ఆయా బ్యాంకులు వ్యక్తిగతంగా గరిష్టంగా 12 శాతం మేర మాత్రమే రుణాలు మంజూరు చేశాయి. దీనికి 'సిబిల్' స్కోర్ ప్రధాన సమస్యగా మారినట్లు తెలుస్తోంది. గతంలో బ్యాంకుల్లో రుణాలు పొందిన వ్యాపా రులు సకాలంలో నెలవారీ వాయిదాలు సకాలంలో చెల్లించకపోవడంతో చాలామంది వ్యాపారుల సిబిల్ స్కోరు పడిపోయినట్లు తెలుస్తోంది. దీంతో ఆయా వ్యాపారులకు తిరిగి రుణాలు మంజూరు చేసేందుకు కొన్ని బ్యాంకులు కొంతమేర వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం.

**రుణాల మంజూరులో టీజీబీ ముందంజ...**
ముద్ర యోజన పథకం కింద వివిధ రంగాలకు చెందిన వ్యాపారుల కు రుణాలు మంజూరు చేయడంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) ముందంజలో ఉంది. రుణాల విషయంలో వ్యాపారులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్న ఏకైక బ్యాంకుగా టీజీబీ పేరు ప్రఖ్యాతు లను సొంతం చేసుకుంది. టీజీబీ బ్యాంకుకు బ్రాంచి కార్యాలయాలు అధికంగా ఉండటంతో ఎక్కడికక్కడే వ్యాపారులకు సేవలు అందుబాట న్లో ఉంటున్నాయి. గత ఆర్థిక సంవత్సరం జిల్లాలోని అన్ని బ్యాంకుల శాఖలతో పోల్చితే టీజీబీ 32.67 శాతం రుణాల మంజూరు చేసింది. జిల్లావ్యాప్తంగా 5,122 మంది వ్యాపారులకు రూ. 88.25 కోట్ల రుణాలు మంజూరు చేసిన టీజీబీ అగ్రస్థానంలో నిలిచింది.

# విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాలు

- అటవీ శాఖ కార్యాలయ ఆవరణలోఎఫ్‌డీవో దేవిదాస్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం
- రక్తదానం చేసిన అటవీ శాఖ సిబ్బంది..



**ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎఫ్‌డీవో దేవిదాస్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ ఎఫ్‌డీవో సుశాంత్ సుఖదేవ్‌తో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖలో విధి నిర్వహణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. అన్ని సవాళ్లను కూడా అధిగమిస్తూ విధి నిర్వహణ చేయడంతో పాటు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని దీనిలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని అలా చేస్తే ఎటువంటి వ్యాధులు ధరి చేరవన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేయవచ్చన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణధానంగా ఉపయోగపడుతుందన్నారు. రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వినియోగించడం హర్షిందగ్గర విషయం అన్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేయడానికి ఆహర్నిశలు కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ శిబిరంలో మొత్తం 62 యూనిట్లు సేకరించగా దీనిలో అటవీ శాఖ సిబ్బంది 54 మంది కాగా 8 మంది సామాజిక కార్యకర్తలు ఉన్నట్లు తెలిపారు. అనంతరం రక్తదాతలకు పండ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని వైద్యుడు అజ్మత్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ రేంజ్ అధికారులు గోవింద్‌చంద్ సర్దార్, అనీల్ కుమార్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, డిప్యూటీ రేంజర్ యోగేష్, ఝాన్సీరాణి, చంద్రమోహన్, విజయ్, ప్రకాష్, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల
# ఆశయ సాధనకు కృషి చేయాలి
### రామగుండం సీపీ అంబర్‌కిశోర్ ఝా

**మంచిర్యాల, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో త్యాగధనులు, స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాలతోనే స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా పేర్కొన్నారు. శుక్రవారం కమిషనరేట్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన సీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్నీ రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. పోలీసులు జాతి సమగ్రత, శాంతి, సమాజ స్థాపనకు దృఢ నిశ్చయంతో, నీతి నిజాయితీతో పని చేయాలన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. గోదావరిఖని ఏసీపీ రమేష్, ఎస్‌బీ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## హుండి తాళం పగలగొట్టి
# నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

**మామడ, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలోని శుక్రవారం దేవుడి ఆలయంలో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు వెళ్లి చూడగా హుండి తాళం పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లినట్లు ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి శ్రీనివాస్ పేర్కొన్నారు .ఈ ఆలయంలో చోరీ జరగడం ఇది రెండవసారి అటవీ ప్రాంత సమీపంలో ఆలయం ఉండడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నిర్మల్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో
# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**నిర్మల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్రం

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



**ఆదిలాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరవ వందనాల నడుమ జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సిబ్బందికి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసిబుల్లా, కమతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సీసీ కొండరాజు, సిఐలు, ఎస్సైలు సిబ్బంది రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిందితులను శిక్షించాలి

**ముథోల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
తానూర్ మండలంలోని బోసి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ మండల నాయకులు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు తానూర్ మండలంలోని బోసి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపైన విరోచితంగా పోరాటం చేసిన వీరవనిత అని పేర్కొన్నారు. విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరిపోతన్న, మాజీ ఎంపిటిసి దేవోజీ భూమేష్, నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్, రమేష్, ధర్మపురి శ్రీనివాస్, మేత్రిసాయినాథ్ ,బత్తినోళ్ల సాయి, గంగాధర్, కాసారం శ్రీకాంత్, మోహన్ యాదవ్, జీవన్, లవన్, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదులకు బహుమతుల ప్రదానం

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి సివిల్ జడ్జి జె.ముఖేష్, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ చేను రవికుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన న్యాయవాదులు అనిల్ కుమార్, ఇమ్రాన్, సందీప్, నల్లుల సంగీత, శ్రావణ్ కుమార్, మమతలకు సివిల్ జడ్జి బహుమతులను ప్రదానం చేశారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన పాల్వాయి

**కాగజ్‌నగర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
కాగజ్ నగర్ పట్టణంలోని గాంధీ చౌక్ లో కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే హరీష్ బాబు. గాంధీచౌక్ తో పాటు ఎమ్మెల్యే గారి నివాసం, ప్రజా కార్యాలయం, లారీ చౌరస్తా, నౌగాం బస్తీ మరియు తెలంగాణ తల్లి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరచడానికి ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే మార్కెట్లోని సంజీవయ్య కాలనీలో రైల్వే అండర్ బ్రిడ్జి, రాజీవ్ చౌక్ నుండి సంజీవయ్య కాలనీ వరకు నూతన బిటి రోడ్డు మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, మాజీ కౌన్సిలర్లు విశ్వేశ్వర్ రావు, సింధం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, శ్రీనివాస్, సంతోష్ ఠాకూర్, చిప్ప మౌనిక తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్

**ముథోల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ మండల తహశీల్దార్ శ్రీలత ఉత్తమ ఉద్యోగ అవార్డును శుక్రవారం అందుకున్నారు. ఆగస్టు 15 స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహించి , ప్రజల మన్ననలు పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం ఆనవాయితీ వస్తుంది. అయితే నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా ఎస్పీ జానకి షర్మిల చేతుల మీదుగా తహశీల్దార్ ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు. దీంతో తహసిల్దార్‌కు నాయబ్ తహశీల్దార్ తెలంగ్ రావ్,ఆర్ఐలు నారాయణ రావు పటేల్, సరస్వతి, నాయకులు, అధికారులు, తదితరులు అభినందనలు తెలిపారు.

# ముక్తార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని గోల్ బంగ్లా బస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు షేక్ ముక్తార్ తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరామర్శించారు. బెల్లంపల్లి 100 పడకల సరైన వసతులు లేక నే తన తల్లి మృతి చెందిందని ముక్తార్ ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ సంఘటనపై తాను స్వయంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకుంటానని, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూసేలా చర్యలు తీసుకుంటానని ముక్తార్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వినోద్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వినోద్ వెంట పీఏలు గడ్డం ప్రసాద్, రామకృష్ణ, ఇక్బాల్, నాయకులు దావ రమేష్, మార్త నవీన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ సాబీర్ ,రామిల్ల ప్రదీప్ తదితరులు ఉన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**స్వేచ్ఛ స్వాతంత్రాల వెనుక వేలాది మంది స్వాతంత్ర సమరయోధుల రక్తత్యాగం దాగి ఉంది, వారి త్యాగం మరువలేనిది**
**కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటి పోలీస్ బలగాల సత్కార గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా ప్రజలకు, విద్యార్థులకు, యువతకు, జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి 79 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మన దేశానికి అత్యంత గౌరవనీయమైన రోజు. 1947 ఆగస్టు 15న ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా మన దేశం స్వాతంత్ర్యం సాధించింది. ఆ స్వాతంత్ర్యం వెనుక వేలాది స్వాతంత్ర్య సమరయోధుల రక్తం, చెమట, త్యాగం దాగి ఉందని, వారి త్యాగం మరువలేనిది అని అన్నారు. మన ప్రయాణం (పోలీసుల) ప్రతిరోజూ సవాళ్లతో, ఒడిదుడుకులతో నిండి ఉంటుంది, కానీ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటే, మనం ఎదుర్కొనే కష్టాలు చిన్నవిగా అనిపిస్తాయి. స్వాతంత్ర్యం అనేది కేవలం చరిత్రలో ఒక సంఘటన కాదు, అది ప్రతిరోజూ కాపాడుకోవాల్సిన విలువ అని అన్నారు. సమాజం లో శాంతి భద్రతలు లేకుండా మన దేశం నిజమైన స్వేచ్ఛను అనుభవించలేం, అందుకే ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధత చూపాలి అని అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తించిన పోలీస్ అధికారులకు సేవా పథకాలను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అందజేశారు. అనంతరం పోలీస్ మరియు డిపిఓ సిబ్బందికి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి రామానుజం తో పాటు సిఐలు, ఆర్.ఐ.లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





### బెజ్జూర్ మండలంలో
## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**బెజ్జూర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో మొదట పోలీస్ స్టేషన్లో ఎస్సై సర్దార్ పాషా, చివరగా తాసిల్దార్ రామ్మోహన్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ,వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగరాజు ,సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ ఓం ప్రకాష్ లతోపాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవ పురస్కారం
## అందుకున్న ఎస్సై రవి కుమార్



**జైనూర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
జైనూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జి. రవి కుమార్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, క్రమశిక్షణ, నిబద్ధత, మరియు కష్టపడే తత్వం ద్వారా జైనూర్ ప్రాంతంలో చట్టం–శాంతి భద్రతల పరిరక్షణలో విశేష పాత్ర పోషించినందుకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పోలీసు బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తూ, ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో, అలాగే జైనూర్ మండల పరిధిలో శాంతి భద్రతలను కాపాడడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సహచర సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయనను అభినందించారు.

## గడ్డన్న వాగు నీటిని విడుదల

**ముథోల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
బైంసా పట్టణంలోని గడ్డన్న వాగు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో శుక్రవారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ జలాలకు పూజలు నిర్వహించి వరద గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు నీటిమట్టం 358 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నిండిపోవడంతో రెండు గేట్ల ద్వారా నీటిని సుద్ద వాగులోకి నీటిని విడుదల చేశారు. ఆయకట్టు కింద పంటలు సాగుకు నీటిని నిరంతరంగా విడుదల చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



### 79 మీటర్ల జాతీయ జెండాతో
## ఆకట్టుకున్న విద్యార్థుల ర్యాలీ



**నెన్నెల, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా తిరంగా జండా రెపరెపలాడింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం కేంద్రంలో విద్యార్థులు 79 మీటర్ల భారీ జాతీయ జెండాతో వీధులలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రైవేట్ పాఠశాల లోటస్ విద్యార్థులు స్వతంత్ర దినోత్సవ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో చిన్నారులు, స్వతంత్ర సమరయోధుల వేశాధారణ లో వేడుకల్లో పాల్గొని అలరించారు. మండలంలోని ఆయా గ్రామాలలో జాతీయ జెండాలను ఎగురా వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాలను ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగు జాడల్లో నడవాలని వక్తలు పేర్కొన్నారు.

### పాఠశాలకు శుద్ధ జల
## యంత్రం విరాళం

**కుభీర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పల్సి గ్రామం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 25 వేల విలువచేసే శుద్ధ జల యంత్రాన్ని గ్రామానికి చెందిన యువకుడు పురం శెట్టి రవికుమార్ అందించి ఔదార్యాన్ని చాటుకున్నాడు. శుక్రవారం పాఠశాలలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా పాఠశాలలో యంత్రాన్ని బిగింపజేసి హెచ్ఎం దొంతుల సురేష్ తో కలిసి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు శుద్ధ జల సేవనంతో విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఉండేందుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. 100 లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ శుద్ధ జల యంత్రాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని దాత రవికుమార్ సూచించారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల ఆధ్వర్యంలో హెచ్ఎం దొంతుల సురేష్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు శాలువాతో సత్కరించి అభినందించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని హెచ్ఎం కోరారు. అంతకుముందు పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.





### హిందూ ఉత్సవ సమితి
## నూతన కార్యవర్గం ఏర్పాటు

**ఉట్నూర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ పట్టణ హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా గుగ్లావత్ శ్రీరాం నాయక్, ప్రధాన కార్యదర్శి గా సాడిగే రాజేశ్వర్, కోశాధికారిగా పందిరి భీమన్న, జిల్లపెల్లిలింగన్న, ఉపాధ్యక్షులుగా కాలేరి గంగాధర్, బానోత్ జితేందర్, బొంతల నానీ,జాదవ్ శ్రీకాంత్, జింక తిరుపతి,ఊరే రవి సహాయ కార్యదర్శులుగా నారా సాయి అన్వేష్, పెంట కైలాస్,గెడం మారుతి, కాంపెల్లి అనుదీప్, కోడిచేర్ల రాజశేఖర్,మెస్రం పవన్ కళ్యాణ్ ఎన్నికయ్యారు.

### సహకార సంఘాల చైర్మన్
## పదవి కాలం పొడగింపు పట్ల హర్షం

**నార్నూర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవి కాలం పొడగించడం పట్ల నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సహకార సంఘం చైర్మన్ పదవి నిన్నటితో ముగియడంతో ప్రభుత్వం స్పందించి మరో ఆరు నెలల పాటు పొడగించి హర్షనీయమని పేర్కొన్నారు. సహకార సంఘాలు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ అడ్డి బొజ్జ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ దుర్గారావు, సీఈవో ఆడే గణేష్, డైరెక్టర్లు, సిబ్బంది ఉన్నారు.



## హమాలీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా





**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అగర్వాల్ భవన్లో ఉమ్మడి ఆదిలాబాద్ హమాలీ సంఘం మహా సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హమాలీలు ఎదుర్కొం టున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హమాలీలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురవకుండా పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అంతకుముందు హమాలీలు పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు హమాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు రాజలింగుతో పాటు నాయకులు, హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకాంతా చారి ప్రాణత్యాగం వృథాపోదు

### మాజీమంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను అర్పించిన శ్రీకాం తాచారి ప్రాణత్యాగం ఎన్నటికీ వృ థా పోదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. తెలంగాణ అమర వీరుడు శ్రీకాంతా చారి జయంతి సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్లోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నేతలు, స్వర్ణకారుల సంఘం సభ్యు లతో కలిసి మాజీమంత్రి పూల మా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. శ్రీకాం తాచారి ప్రాణ త్యాగం తోనే తెలంగాణ ఉద్యమం మరింత ఉవ్వెత్తున లేసిందని అన్నారు. అ లాంటి అమరులను కాంగ్రెస్ ప్రభు త్వం గుర్తించకపోవడం అధికార మ దంలో తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తుందని ధ్వజమెత్తారు. మహనీయుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వా రి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ దేశాన్ని అ భ్యున్నతి పథంలో నడపాలని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ బీఆర్ ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసి న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మహనీయుల చిత్రపటాల వద్ద పూ జలు చేసి, అనంతరం త్రివర్ణ పతాకా న్ని ఆవిష్కరించి జాతీయ గీతాలా పన చేశారు. ప్రజలకు స్వాతంత్ర ది నోత్సవ శుభాకాంక్షలు తెలియచేశా రు. కుల, మత భేదాలు లేకుండా ఐక్యంగా ఉంటూ దేశాన్ని అభ్యున్నతి పథంలో నడిపేందుకు కృషి చేయా లనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, విజ్జగిరి నారాయణ, యా సం నర్సింగరావు, సెవ్వ జగదీష్, మెట్టు ప్రహ్లా ద్, మార్శెట్టి గోవర్ధన్, యూనిస్ అక్బనీ, సాజితోద్దీన్ సలీం పాషా, పండ్ల శీను, ప్రేమల, స్వరూప రాణి, మమత, కరుణ, పర్వీన్ ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా ఆయా మండాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా గ్రంధాలయంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కోర్టు అవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్, జిల్లా అటవిశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఈఈ కృష్ణ, నీటిపారుదల కార్యాలయంలో ఈఈ గుణవంత్‌రావు, జెండా ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అద్యక్షుడు ధోని శ్రీశైలం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రీయాజ్ ఆలీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గజానంద్ జెండా అవిష్కరించారు.

**ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు...**
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధ్యక్షతన నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖలో పని చేస్తున్న ఉత్తమ అధికారులు 85 మందికి వేడుకల ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అవార్డులు ప్రదానం చేశారు. జిల్లా అధికారుల విభాగంలో శ్రద్ధశుక్లా(కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్), అబ్దుల్ నదీమ్(హార్టికల్చర్), సజీవన్(బీసీ వెల్ఫేర్), అశ్వక్ అహ్మద్(మార్కెటింగ్), సిద్ధిఖీ(మిషన్ భగీరథ),రాంచందర్ (రవాణా శాఖ), శేషారావు (ఎన్పీడీసీఎల్), రమాదేవి(డీటీడీఓ), బిక్కు( డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్)లు ఉన్నారు. రెవెన్యూ శాఖలో ఇస్లావత్ సాయిపవన్, దండాల్ జీవన్‌సింగ్, సౌమ్య, శిల్ప, తిరుమల, బీర్ష, శ్వేత, లక్ష్మినారాయణ, రమణ. ఇంటిలిజెన్స్ విభాగంలో



:రమణకుమార్, రవీందర్, సురేష్ అగ్నిమాపక శాఖ: ఎం.కార్తీక్(స్టేషన్ ఫైర్ ఆఫీసర్), నాగరాజు(ఫైర్‌మెన్)ఎక్సైజ్ శాఖలో ఎస్.రమేష్(ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్) సివిల్ సప్లయి విభాగంలో చిట్యాల తరుణ్, అందుకున్నారు. పౌర సంబంధాల శాఖలో శ్రీనివాస్, ల్యాండ్ రికార్డు విభాగంలో నర్సింహ, మత్స్యశాఖలో రామరాజు వైద్య శాఖలో అమరావతి, లక్ష్మి, శరణ్య, అశోక్‌కుమార్ ప్రణాళిక విభాగంలో నరేందర్, సురేష్ తదితరులు అందుకున్నారు.



## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**దండేపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించినా మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రఘనాథ్ వెరబెల్లి అన్నారు. హర్ ఘర్ తిరంగా స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకోని దండేపల్లిలో జాతీయ జెండాను ఆయన ఆవిష్క రించిన అనంతరం తిరంగా బైక్ ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ భావం చాటాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్ దిశగా గత 11 ఏళ్లుగా దేశం కోసం పని చేస్తుంది బీజేపీ ప్రభుత్వమేన్నారు. భారత్ దేశం మోదీతోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. దండేపల్లి నుంచి మ్యాదరిపేట, తాళ్లపేట, గూడెం రింగ్ రోడ్డు గుండా తిరంగా బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షకార్యదర్శు రవిగౌడ్, సంతో ష్, అనిల్, మాజీ అధ్యక్షుడు రాజయ్య, నాయకులు దిలీప్, శేఖర్, వెంకటేశ్వర్లు, సురేం దర్, కిషన్, రవీందర్, అశోక్, మల్లేష్, వెంకటేష్, రాకేష్, సురేందర్, నర్సింగ్ పాల్గొన్నారు.

# సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

## బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేల వెల్లడి

**ఆదిలాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుం టూ దేశహితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయంతో పాటు పలు చోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథిగా హాజర్యయారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీజేపీ ఆఫీస్‌లో ఎంపీతో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్యాగధనుల ఆశ య సాధన దిశగా ప్రధాని మోదీ సమర్ధవంతమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్,



నాయకులు లాలా మున్నా, జోగు రవి, ఆకుల ప్రవీణ్, కృష్ణ యాదవ్, బోయర్ విజయ్, వేద వ్యాస్, సునంద రెడ్డి, ధోని జ్యోతి, స్వప్న తదితరులున్నారు.



## జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే జాదవ్ అనిల్

**నిర్మల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కొండాపూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బోత్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఖానాపూర్ నియోజకవర్గ జాన్సన్ నాయక్ జిల్లా కోఆర్డినేటర్ రామ్ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్గొండ రాము సీనియర్ నాయకులు డాక్టర్ సుభాష్ రావు ఉన్నారు.

# జెండా ఆవిష్కరించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎస్బిఐ ఎదురుగా గల శాంతిఖని ఆటో స్టాండ్ వద్ద ఆటో యూనియన్ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ జాతీయ జెండాలు ఎగురవేశారు. ఆటో యూనియన్ సభ్యులు ఘనంగా స్వాతంత్ర వేడుకలను జరుపుకోవడం శుభ పరిణామమని అన్నారు. ఆటో యూనియన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి ఖని ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థులకు నగదు పురస్కారాలు

**కుభీర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ గురుకుల పాఠశాల తోపాటు జిల్లాలోని ఖానాపూర్ మండలం మస్కాపూర్ జడ్పీహెచ్ఎస్ కుంటాల మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు మెరిట్ ప్రతిభా పురస్కారాలు శుక్రవారం అందుకున్నారు. పదవ తరగతి ఇంటర్లో జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన ఈ పాఠశాల విద్యార్థులకు పదివేల నగదు ప్రశంస పత్రాన్ని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డానియల్ ఆదర్శ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ రాజు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అధికారులు ఉన్నారు.



# బెల్లంపల్లిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. బెల్లంపల్లి క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ కార్యాలయం, కన్నాల బస్తి, కాల్ టెక్స్, భవిత డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జాతీయ జెండాలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరాం యాదవ్, కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...**
బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా జరుపుకున్నారు. బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్ట్ లో సివిల్ జడ్జి జె.ముఖేష్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తన్నీరు రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ దేవేందర్, బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ శ్రీనివాసరావు, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సిహెచ్ కిరణ్ కుమార్ ,బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్న, బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రవి లు మువ్వన్నెల



జెండాలను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.










### జిల్లా సర్వతోముఖాభివృద్ధికి

# భాగస్వాములు కావాలి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్‌రావు

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు పేర్కొన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కనీస వేతనాల సంఘం చైర్మన్ జనక్ ప్రసాద్, అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో కలిసి శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌ రవ వందనం స్వీకరించారు.



























## ఆరు గ్యారెంటీలతో అభివృద్ధిలో

# దూసుకెళ్తున్న రాష్ట్రం




### ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ... రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని ప్రభుత్వ సలహాదారుడు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్‌లోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులతో కలిసి మువ్వన్నెల జెండాను ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన వాహనంలో కలెక్టర్, ఎస్పీలతో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించా రు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ విద్యాసంస్థల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.










# అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




## కలెక్టరేట్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



శుక్రవారం కలెక్టరేట్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు.






















## వెంకీ మామ- త్రివిక్రమ్ కాంబోకి ముహూర్తం ఫిక్స్..

విక్టరీ వెంకటేష్- మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్లో ఓ సినిమా రాబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ ని అధికారికంగా ప్రకటించారు మేకర్స్. నేడు ఇండిపెండెన్స్ డే సందర్భంగా పూజ కార్యక్రమాలతో సినిమాను గ్రాండ్ గా లాంచ్ చేశారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు సురేష్ బాబు, రాధాకృష్ణ, వెంకటేష్, నాగవంశీ తదితరులు పాల్గొన్నారు. #వెంకీ77 అనే వర్కింగ్ టైటిల్ తో సినిమాను అనౌన్స్ చేశారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. ఆగస్టు చివరిలో లేదా సెప్టెంబర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. దర్శకుడు త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తోంది. విశాపట్నం బ్యాక్ డ్రాప్ లో 50 ఏళ్ల వ్యక్తి కథగా సినిమా ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇది మాత్రమే కాదు ఈ సినిమా టైటిల్ గురించి కూడా నెట్టింట తెగ చర్చ జరుగుతోంది. 'వెంకట రమణ', 'అబ్బాయిగారు 60+' అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్లు సినీ వర్గాల్లో టాక్.ఇది వెంకటేష్- త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి సినిమా కావడంతో ఫ్యాన్స్ లో అంచనాలు భారీగా ఉన్నాయి. గతంలో త్రివిక్రమ్- వెంకీ కాంబోలో 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వచ్చాయి. కానీ, వీటికి త్రివిక్రమ్ కేవలం రచయితగా పని చేశారు. ఇప్పుడు తొలిసారి వెంకటేష్ ని డైరెక్టర్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు సినీ ప్రియులు. ఈ ప్రాజెక్ట్ తరువాత త్రివిక్రమ్ 'ఎన్టీఆర్' సినిమా చేయబోతున్నారు. ఇది ఒక మైథలాజికల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం.



## బ్లాక్ డ్రెస్ లో కుర్రకారుకు పిచ్చెక్కిస్తున్న దిశా!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ దిశా పటానీ తన హాట్ గ్లామర్ షోతో ఎప్పటికప్పుడు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో దిశా ఫొటో షూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. బ్లాక్ డ్రెస్ ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫొటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోల్లో దిశా బ్రా లెట్, హై వెస్ట్ స్కర్ట్ ధరించింది హాట్ గా కనిపించింది. తన నాజూకు అందాలను ప్రదర్శిస్తూ కుర్రాళ్ళ హృదయాలను కొల్లగొడుతోంది.మినిమల్ మేకప్, లైట్ లిప్‌స్టిక్‌తో స్టన్నింగ్ గా కనిపిస్తోంది దిశా. ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన క్షణాల్లోనే ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు "స్టైల్ ఐకాన్", "హాట్", "అందాల అరాచకం" అని కామెంట్లు పెడుతూ దిశాను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. యంగ్ బ్యూటీ దిశా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది. ఈమెకు ఇన్ స్టాగ్రామ్ 61 మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇన్ స్టాగ్రామ్ తన గ్లామరస్ ఫొటో షూట్లు, ఫిట్ నెస్ వీడియోలు నిత్యం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటాయి. బాలీవుడ్ తో పాటు ఈమధ్య తెలుగులోనూ ఈ అమ్మడు ఫాలోయింగ్ పెరిగింది. రీసెంట్ గా విడుదలైన ప్రభాస్ 'కల్కి 2898 AD' సినిమాలో దిశా తన గ్లామర్, నటనతో తెలుగు ఆడియన్స్ ని ఫిదా చేసింది.



## రికార్డులు బద్దలు కొట్టిన రజినీ ..

లోకేష్ కనగరాజ్- సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో భారీ అంచనాలతో విడుదలైన 'కూలీ' బాక్స్ ఆఫీస్ వద్ద మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. రజినీ ఫ్యాన్స్ సినిమా సూపర్ అని అంటుండగా.. సినీ విశ్లేషకులు, సోషల్ మీడియా రివ్యూవర్ల మాత్రం 'కూలీ' పూర్తిగా నిరాశపరిచిందని చెబుతున్నారు. సినిమాలో రజినీ ఎలివేషన్స్, కొన్ని యాక్షన్ సీన్స్ తప్పా..కథ, కథనంలో బలం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాగార్జున, ఆమీర్ ఖాన్, ఉపేంద్ర వంటి స్టార్ క్యామియోలను వేస్ట్ చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే 'కూలీ' కంటెంట్ పరంగా నిరాశపరిచినప్పటికీ.. కమర్షియల్ గా దుమ్మురేపుతోంది. సినిమాలోని స్టార్ క్యామియోలు, రజినీ బాక్సాఫీస్ స్టామినా కారణంగా రికార్డు ఓపెనింగ్స్ సాధించింది. తొలి రోజు 'కూలీ' ప్రపంచవ్యాప్తంగా రూ. 150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తమిళ సినిమా చరిత్రలో అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. అంతేకాదు రజినీకాంత్ కెరీర్ లో కూడా బిగ్గెస్ట్ ఓపెనర్ గా రికార్డు క్రియేట్ చేసింది 'కూలీ'. ఇండియాలోనే కాకుండా ఓవర్ సీస్ లోనూ భారీ వసూళ్లను రాబట్టింది. ముఖ్యంగా నార్త్ అమెరికా, యూకే, ఆస్ట్రేలియాలో మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. నార్త్ అమెరికాలో కేవలం ప్రీమియర్ షోల ద్వారానే $2మిలియన్ వసూళ్లు రాబట్టింది. ఆగస్టు 15, వీకెండ్ కావడంతో రాబోయే రోజుల్లో వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.



## శ్రీలీల మొదటి సినిమాకి ముహూర్తం ఫిక్స్

తెలుగు మూలాలు ఉన్న శ్రీలీల మొదటగా కన్నడ మూవీతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. కిస్ సినిమాతో కన్నడ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు తెలుగులో రాఘవేంద్ర రావు పెళ్లి సందడి సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. పెళ్లి సందడి సినిమాతో నటిగా మంచి గుర్తింపు దక్కించుకుంది, డాన్స్‌తో మెప్పించడంతో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. శ్రీలీలకు ధమాకా సినిమాతో ఒక్కసారిగా పాపులారిటీ దక్కింది. ఆ సినిమా కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో శ్రీలీల ఒకే సారి అరడజను సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాల్లో కొన్ని మంచి విజయాన్ని సొంతం చేసుకోగా, మరికొన్ని సినిమాలు నిరాశ పరిచాయి. అయినా కూడా శ్రీలీల వెనక్కి తిరిగి చూసుకోకుండా సినిమాలు చేస్తూ వచ్చింది.మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా చేయడం ద్వారా టాలీవుడ్‌లో మరింత పాపులర్ అయింది. అదే సమయంలో పుష్ప 2 లో ఐటెం సాంగ్ చేయడం ద్వారా పాన్ ఇండియా స్టార్‌గా నిలిచింది. పుష్ప 2 లో చేసిన కిస్సిక్ పాట కారణంగా శ్రీలీల హిందీలో రెండు మూడు సినిమాల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. మొదటగా ఈమె ఆషికి 3 సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అనురాగ్ బసు దర్శకత్వంలో అషికి 3 అనే టైటిల్‌తో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇటీవల చిత్ర యూనిట్ సభ్యులు సినిమాకు మరో టైటిల్ అనుకుంటున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా అషికి 3 టైటిల్ అంటూ వస్తున్న వార్తలను కొట్టి పారేశారు. శ్రీలీల ఫ్యాన్స్ మాత్రమే కాకుండా హిందీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా రూపొందుతున్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీకి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందనే విశ్వాసంను ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. శ్రీలీల బాలీవుడ్‌లో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా ఈ సినిమా కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందా అనేది చూడాలి. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చిన ఈ సినిమాను ఫైనల్‌గా ఇదే ఏడాది చివర్లో క్రిస్మస్ కానుకగా విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే క్రిస్మస్ బరిలో ఆలియా భట్ నటిస్తున్న ఆల్ఫా మూవీ ఉంది. లేడీ స్పై థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఆల్ఫా సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆలియా భట్ ఈ సినిమా కోసం చాలా రిస్క్ చేసిందనే వార్తలు వస్తున్నాయి.శ్రీలీల తెలుగులో పవన్ కళ్యాణ్ కు జోడీగా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా షూటింగ్ ఇటీవలే పునఃప్రారంభం అయింది. తప్పకుండా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ దర్శకుడు హరీష్ శంకర్ చాలా నమ్మకంగా ఉన్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో పాటు తెలుగులో మరో రెండు సినిమాలకు శ్రీలీల గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే వార్తలు వస్తున్నాయి. తమిళ్‌లో ఈమె పరాశక్తి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమాకు సుధ కొంగర దర్శకత్వం వహిస్తోంది. ప్రస్తుతం తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేస్తున్న శ్రీలీల ముందు ముందు స్టార్ హీరోయిన్‌గా మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.






# పేదలకు సంక్షేమ ఫలాలు

**దేశంలో ఎక్కడా లేని పథకాలు అమలు - అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం**

**. సంక్షేమంలో సరికొత్త అధ్యాయం లిఖించేలా - ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం**

**రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**నిర్మల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**

సంక్షేమ ఫలాలు పేదలకు దక్కేలా సర్కారు ముందుకు సాగుతున్నదని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామ న్నారు. నిర్మల్ కలెక్టరేట్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగుల కృషితో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ విజయవంతంగా సాగు తున్నాయని ప్రశంసించారు. అన్ని వర్గాలకు అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలవుతోందని ఇప్పటివరకు నాలుగు కోట్ల 45 లక్షల మంది మహిళలు ఉచితంగా రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. ఉగాది పండుగ నుండి పేద ప్రజలందరికీ సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 19351 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశామ న్నారు. అలాగే జిల్లాలో 33,615 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని వివరించారు. సన్న బియ్యం సాగు చేసిన రైతులందరికీ 500 రూపాయల బోనస్ చొప్పున 16 కోట్ల 7 లక్షల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. జిల్లాలో ఈ ఏడాది 8286 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా రజకులు, నాయి బ్రాహ్మణులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 19,36,456 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరిందన్నారు. రైతు రుణమాఫీ కింద జిల్లాలో 72,500 మంది రైతులకు 658 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేశామ న్నారు. జిల్లాలో స్త్రీ నిధి పథకం కోసం ఇప్పటివరకు 30 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 16 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని సారంగాపూర్ మండలం చించోలి (బి) సమీపంలో మహిళా శక్తి పెట్రోల్ బంక్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. పలువురు పోలీసులకు సేవా పతకాలను అందజేశారు. అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ల ను సందర్శించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.













# ఆరు గ్యారెంటీలతో అభివృద్ధిలో దూసుకెళ్తున్న రాష్ట్రం

- **జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి**
- **ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**
- **ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**
- **ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు.**

**ఆదిలాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ... రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని ప్రభుత్వ సలహాదారుడు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్‌లోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులతో కలిసి మువ్వన్నెల జెండాను ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన వాహనంలో కలెక్టర్, ఎస్పీలతో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించా రు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ విద్యాసంస్థల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తూ వివిధ శాఖలు శకటాలను ప్రదర్శించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉత్తమ ఉద్యోగులకు ప్రశంశా పత్రాలు అందజేసి అభినందించారు. అన్ని రంగాల్లో అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని ఏడు పాఠశాలల ఒక ప్రత్యేకమైన దృక్పథంతో విద్యార్థులు చేసిన విభిన్న నృత్యాలు అందరిని ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.





# కార్మికుల సమస్యలపై పోరాడాలి

**మిర్యాల రాజిరెడ్డి - నస్పూర్‌కాలనీలో యూనియన్ బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభం**



**మంచిర్యాల,ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** కార్మికుల సమస్యలపై పోరాడి పరిష్కారానికి కృషి చేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నస్పూర్ కాలనీలో టీబీజీకే ఎస్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. దివాకర్‌రావు బర్త్‌డే సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టారని, సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించారని గుర్తు చేశారు. ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియర్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, నూనె కొమురయ్య, పర్వతల్లి రవి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, నాయకులు పానుగంటి సత్తయ్య, పెట్టం లక్ష్మణ్, గడ్డం మహిపాల్‌రెడ్డి, వంగ తిరుపతి, బేర సత్యనారాయణ అన్వేష్‌రెడ్డి, పొగాకు రమేశ్, అత్తి సరోజ, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత మోదీ లక్ష్యం

**బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి**

**నిర్మల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** దేశంలో అధికారంలో ఉన్న మూడు ప్రభుత్వం దేశ సమగ్రత సమైక్యత కాపాడుకుంటూ దేశ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిల్ పై జాతీయ పతకంతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దిల్వార్పూర్ మండలం మాయాపూర్‌లో మహాత్మగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏలేటి కీలక వ్యాఖ్యలు..**

మూడవ ఆర్థిక శక్తిగా భారత్ అవతరించడం ఖాయం అని బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆ దిశగా ప్రధాని మోదీ టీమ్ 24 గంటలు కష్టపడుతోందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ 3వ ఆర్థిక శక్తిగా వృద్ధి చెందిందని అన్నారు. అనంతరం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గాంధీ పార్క్, ట్యాంక్ బండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## 18న అతిథి అధ్యాపకుల ఎంపిక



**ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో ఖాళీలుగా ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గెస్ట్ ఫ్యాకల్టీ కోసం డెమో నిర్వహిస్తున్నట్లు మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల కన్వీనర్ శ్వేత ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు సాంఘిక శాస్త్రం(మహిళా)1 భౌతిక శాస్త్రం (మహిళ)1 గణితశాస్త్రం (మహిళ)1 రసాయన శాస్త్రం (జనరల్)1 ఆసక్తి కలిగిన అభ్యర్థులకు సంబంధించిన ఒరిజినల్ మరియు1 సెట్ జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని సూచించారు. ఈ పోస్టుల కోసం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలల/కళాశాలలో తేదీ 18 ఆగస్టు 2025 ఉదయం 10 గంటలకు డెమోలు నిర్వహిస్తారని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల డిస్ట్రిక్ కన్వీనర్ తెలిపారు.

## జెండాకు అవమానం

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నప్పటికీ జాతీయ జెండాకు అవమానం జరిగింది. పట్టణంలోని ఏఎంసి ఏరియాలో ఆవిష్కరించిన జాతీయ జెండాను రాత్రి 7:30 గంటల వరకు అవనతం చేయకుండా వదిలేశారు. ఉదయం ఆవిష్కరించిన జాతీయ జెండాను సాయంత్రం 6 గంటలలోపు అవనతం చేయడం గౌరవంగా భావిస్తారు. కానీ ఉదయం ఎగరేసిన జాతీయ జెండా రాత్రి వరకు రెపరెపలాడుతూ ఉంది. రాత్రి 8 గంటల తర్వాత జాతీయ జెండాను అవనతం చేశారు.



## ట్రాఫిక్ రూల్స్‌ను తప్పకుండా పాటించాలి



**కుభీర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పకుండా పాటించి పోలీసులతో సహకరించాలని ఎస్సై కృష్ణారెడ్డి సూచించారు. కుభీర్‌లోని వివేకానంద చౌక్‌లో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. పిల్లలను పాఠశాలకు పంపించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, సూచించారు. పశువులను రోడ్డపైకి విడిచిపెట్టొద్దని అన్నారు. ఫోర్ వీలర్స్ నడిపే డ్రైవర్లు, యజమానులు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ను ధరించాలని కోరారు. ఆటో, జీపుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. నంబర్ ప్లేట్ లేని, సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇంటి యజమానులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వాహనం యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలుగా జాను భాయ్



**నిర్మల్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలుగా పెంబికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బి.జాను బాయినీ నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవిత ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కమిటీలో అన్ని జిల్లాలకు కొత్త కమిటీలను ఏర్పాటు చేయగా నిర్మల్ జిల్లాకు జాను భాయ్‌ని ఎంపిక చేశారు.

## కోర్టు ఆదేశాలు ధిక్కరించిన ముగ్గురి అరెస్ట్

**చెన్నూర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** కోర్టు ఆదేశాలు ఉల్లంఘించినందుకు మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని లంబాడి పెల్లి గ్రామ పంచాయతీకి చెందిన నగవత్ రాజేష్, బానోత్ సావిత్రి, భానోత్ రాజేశ్వరి అనే ముగ్గురి వ్యక్తులను రిమాండ్ చేసినట్లు ఎక్సైజ్ శాఖ సిఐ హరి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... గత రెండు సంవత్సరాల క్రితం గుడుంబా అమ్ముతున్న సందర్భంలో పై ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా చెన్నూరు కోర్టులో కేసు నడుస్తున్న క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు కోర్టుకు హాజరు కావాల్సి నిర్లక్ష్యంతో వ్యవహరించి హాజరు కాకపోవడంతో చెన్నూరు కోర్ట్ సివిల్ జడ్జి రవి వారంటూ ఇష్యూ చేయగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ చేసి జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

**స్వాతంత్ర్య పోరాటాల స్ఫూర్తితోనే**

## తెలంగాణ కల సాకారం

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

**మంచిర్యాల, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** దేశ స్వాతంత్ర్యం కోసం చేపట్టిన పోరాటాల స్ఫూర్తితోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొట్లాడి స్వరాష్ట్ర కలను సాకారం చేశారని బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ స్పష్టం చేశారు. శుక్రవారం నస్పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని కొనియాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా చేసిందేమీ లేదని, హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు కరెంట్ కోతలతో ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కోసం అష్టకష్టాలు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అనంతరం దివాకర్‌రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ధ్యాన్ కేంద్రంలో మహా అన్నదానం

**వాంకిడి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** వాంకిడి మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన్ మందిర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం, బాబా ధ్యాన్ కేంద్రంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ప్రశాంత్, మాజీ నియోజకవర్గం అధ్యక్షులు జీవన్, యూత్ నాయకులు ఝాడి ప్రవీణ్ కుమార్, రేపాక నాగభూషణ్, జైరం, పేంటు, సోమా, ధ్యాన్ కేంద్ర అధ్యక్షులు నావుగాడే సాధశివ్, మహేందర్ పాల్గొన్నారు.



## అలరించిన సాంస్కృతిక నృత్యాలు

**ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరును తెలుపుతూ ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని ఏడు పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని ఏడు పాఠశాలల ఒక ప్రత్యేకమైన దృక్పథంతో విద్యార్థులు చేసిన విభిన్న నృత్యాలు అందరిని ఆలోచింపచేసాయి. వాంకిడి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు, ఆసిఫాబాద్ గిరిజన మహిళ గురుకుల పాఠశాల విద్యార్థినులు, పోస్ట్మెట్రిక్ బాలికల పాఠశాల విద్యార్థులు సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులు, స్థానిక జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు, మోడీ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గిరిజన క్రీడ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఆయా పాఠశాలల విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి పనులను తెలిపే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. వీటిలో భాగంగా 11 శాఖలు వారి వారి అభివృద్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మండలి డిప్యూటీ చైర్మన్ సందర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకోవడంతో పాటు, పలు సూచనలు సలహాలు చేశారు. ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో మహిళా సాధికారిక కేంద్రం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, పాఠశాల విద్యాశాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, పశు వైద్య పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ స్టాల్స్ ఉన్నాయి. 346 స్వయం సహాయక సంఘాల మహిళలకు 20కోట్ల71 లక్షల చెక్కును డిఆర్డిఓ దత్తరావు ముఖ్య అతిథి బండ ప్రకాష్ అందజేశారు.








# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి భాగస్వాములు కావాలి

**స్వాతంత్ర్య పోరాట స్పూర్తిగానే ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలన - ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్‌రావు - కలెక్టరేట్ ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలు - ఆకట్టుకున్న సంస్కృతిక నృత్యాలు, స్టాళ్లు**

**మంచిర్యాల, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాల్ రావు పేర్కొన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లం పల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కనీస వేతనాల సంఘం చైర్మన్ బి. జనక్ ప్రసాద్, అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో కలిసి శుక్రవారం 79వ స్వా తంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుంచి గౌ రవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ70 ఏళ్లుగా ప్రజా పంపిణీ వ్యవస్థ పేద ప్రజల ఆ హార భద్రతకు భరోసా ఇస్తుందన్నారు. 13వేల కోట్ల రూపా యల వ్యయంతో 3 కోట్ల10లక్షల మందికి సన్నబియ్యం అంది స్తున్నామన్నారు. జిల్లాలో 2,47,923 మంది కార్డుదారులకు స న్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 25లక్షల 35వేల మంది రైతులకు 20వేల 616 కోట్ల రూపాయల రు ణమాఫీ చేశామన్నారు. జిల్లాలో రైతు బీమా పథకం కింద 83వేల 114 మంది రైతులను చేరి ఇప్పటి వరకు 347 మంది రైతులకు రూ.5లక్షల చొప్పున 17కోట్ల 35లక్షల రూపాయలు చెల్లించామన్నారు. తొలి విడత ప్రతి నియో జకవర్గంలో 3వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశా



మన్నారు. ఇందుకు గాను 22వేల 500 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్య పరిధిని రూ.5లక్షల నుంచి 10లక్షలకు పెంచా మన్నారు. 27 ఎకరాల విస్తీర్ణం లో 2వేల700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మాని యా ఆసుపత్రి భవన సముదాయా న్ని నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంట ల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడ బిడ్డలకు ఆర్ టీసీలో ఉచిత రవాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు.

**గృహజ్యోతి....**

గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా జిల్లాలో ప్రతి నెల సుమారుగా లక్ష నివా సాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ లక్షా 25వేల 759 మంది వినియోదారులకు నెలకు 4కోట్ల 96లక్షల రూపాయలు ఖర్చు చే స్తూ ఇప్పటి వరకు 71కోట్ల 38లక్షల రూపాయల లబ్ది చేకూ ర్చిందన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వర్లును చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల జిల్లాలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు దండేపల్లి మండ లంలో శంకుస్థాపన చేసి మరొక ప్లాంట్‌కు మందమర్రి మం డలాన్ని గుర్తించామన్నారు. మహిళలు పెట్రోల్‌బంక్‌ల నిర్వ హణ, మహిళాశక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టి రైతులకు అనుకూలంగా అప్పీలు వ్యవస్థను పొందుపరిచి పైలెట్ ప్రాజెక్టు కింద భీమారం మండలాన్ని ఎంపిక చేసి ప్రత్యేక రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించామన్నారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీక్రిష్ణ, శాసనమండలి సభ్యులు దండే విఠల్‌లకు, జిల్లా యంత్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు దుర్గ ప్రసాద్, డీఆర్‌డీఏ కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, ఏవో పిన్న రాజేశ్వర్, బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనోజ్, డీసీపీ భాస్కర్, క్రిష్ణమూర్తి, డీటీవో సంతోస్ కుమార్, డీటిడీవో జనార్ధన్, రా మ్మోహన్‌రావు, పాల్గొన్నారు.

---

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

**ప్రజాప్రభుత్వంలో అన్ని వర్గాలకు పెద్దపీట**
**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్**



**ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు అధికారుల సమన్వ యంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా బండ ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భం గా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ అనే నినా దంతో స్వయం పాలన అవశ్యకతను ప్రపంచానికి చాటిన జిల్లా ముద్దుబిడ్డ కుమరంభీంలాంటి ఎందరో మహ నీయులను స్మరించుకోవడం మన విధి అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్నదని అన్నారు. ఉగాది నుంచి సన్న బియ్యం ప్రారంభించి రూ. 13వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తుందన్నారు. జిల్లాలో 48వేల మందికి రేషన్ కార్డులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం కింద 51,523 మంది రైతులకు రూ. 465 కోట్లు అందించామని అన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద జిల్లాలో 1,33,306 మంది రైతుల ఖాతాల్లో రూ. 251 కోట్లు జమ చేశామని అన్నారు. రైతుభీమా పథకం కింద 501 మంది రైతు కుటుంబాలకు రూ.25 కోట్లను వారి నామినీల ఖాతాలో జమయ్యాయని అన్నారు. యాసంగి సీజన్‌లో 1218 మంది రైతులకు రూ. 2.84 కోట్ల సన్న బియ్యం బోనస్ చెల్లించామని వివరిం చారు. జిల్లాకు 7,398 ఇందిరమ్మ ఇళ్లు మంజూర య్యాయని అన్నారు. ప్రస్తుతం వివిద దశల్లో నిర్మాణ పనులు కొనసా గుతున్నాయన్నారు. స్థానిక సంస్థలో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును మార్చి 17న రాష్ట్ర శాస నసభలో ఆమోదించిందని చెప్పారు. మహలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 1.68 కోట్ల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియో గించుకున్నా రన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా జిల్లాలో అర్హులైన 72,817 కుటుంబాలకు రూ.31.58 కోట్లు రాయితీ అందిస్తున్నామని వివరిం చారు. జిల్లాలో ఇప్పటి వరకు ఐదు మహిళా శక్తి క్యాం టీన్లను ఏర్పాటు చేశామని అన్నారు. సంక్షేమ వసతి గృహాలలోని, పాఠశాలలోని విద్యార్థులకు 40 శాతం డైట్ 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తున్నామన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యే క శ్రద్ధ వహిస్తున్నా మన్నారు. రెవెన్యూ సదస్సుల్లో 4356 దరఖాస్తులు రాగా అందులో 148 దరఖాస్తులు అధికా రులు పరిష్కరించారని చెప్పారు. మిగతావి పరిశీలనలో ఉన్నాయన్నారు. జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమం కింద 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పె ట్టుకు న్నామన్నారు. అస్పిరేషన్ బ్లాక్‌లో తిర్యాణి మండలం దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం, భారత దేశంలో 4వ స్థా నంలో నిలిచిందన్నారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేద లందరికి సంక్షేమ ఫలాలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, డీఎఫ్ఓ నీరజ్‌కుమార్, సబ్‌కలెక్టర్ శ్రద్ధశు క్లా, ఎఫ్‌డీవో సుశాంత్ సుఖ్‌దేవ్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, హరీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పట్టణంలోని పాఠ శాలల తో పాటు వాంకిడి, కెరమెరి కేజీబీవీ పాఠశాలల విద్యా ర్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. విద్యార్థులు దేశభక్తి ఉట్టిపడేలా చేపట్టిన గ్రూపు డ్యాన్సులు అందరిని అలరించాయి. భారతమాత వేషధారణలో విద్యార్థిని ప్రత్యేక అకర్షణగా నిలిచింది.

**స్టాళ్ల పరిశీలన...**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్‌లో అయా శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ, ఉద్యాన పట్టు పరిశ్రమశాఖ, గిరిజన సంక్షేమశాఖ, పాఠశాల విద్యాశాఖ, అటవీ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన, వైద్య ఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, జిల్లా పశు సంవర్ధకశాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, డీఎఫ్ఓ నీరజ్‌కుమార్, సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎఫ్‌డీవో సుశాంత్ సుఖ్‌దేవ్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు స్టాళ్లను పరిశీలించారు.

**విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేత**

జిల్లాలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ఆసిఫాబాద్‌కు చెందిన గుండేటి వర్షీత్, సయ్యద్ ఉమేజ్ నాజ్, మోహర్లే రాము, అదిబా తహరీం, జడ్పీహెచ్ఎస్ కౌటాలకు చెందిన కె.సాయికృష్ణ, జడ్పీహెచ్ఎస్ పెట్రోల్‌బంక్ కాగజ్‌నగర్‌కు చెందిన రీంసా తబసుం, తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాల సిర్పూర్(యూ)కు చెందిన ఎన్ రాజేష్, కేజీబీవీ రెబ్బెనకు చెందిన టి వర్షలకు ప్రకాష్ నగదు పురస్కారాలు అందుకున్నారు.



# కుమ్రంభీం జిల్లాలో మువ్వన్నెల రెపరెపలు



**కాగజ్‌నగర్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ పట్టణంలోని గాంధీచౌక్, ఎమ్మెల్యే నివాసంలో సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, అన్న దాన సత్రం వద్ద సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సర్‌సిల్క్ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు వివిధ కూడళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్నీ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక శిశుమందిర్ హైస్కూల్ మందిర్ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని పలు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఆదర్శనగర్ సరస్వతీ శిశు మందిర్ ఎస్పీఎం క్రీడా మైదానంలో డిఏవి లక్ష్మీపతి సింఘానియా పాఠశాల విద్యార్థులు, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**రెబ్బెన :** రెబ్బెన మండలంలో జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సూర్యప్రకాష్, సీఐ సంజయ్, ఎస్సై చంద్రశేఖర్, ఎంపీడీవో శంకరమ్మ, సుజిత్ బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

**వాంకిడి :** వాంకిడి మండల వ్యాప్తంగా జెండాలను ఎగురవేశారు. విద్యార్థులు భారతమాత వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కవిత, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏవో గోపికాంత్, వైద్యాధికారి వినయ్, ఏపీఎం కోనయ్య, పీఏసీఎస్ చైర్మన్ జాబిరే పెంటు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**లింగాపూర్ :** లింగాపూర్ మండలంలో వాడవాడలా జెండా వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో రామచందర్, ఎస్సై గంగన్న, ఎంఈవో శ్రీనివాస్, కేజీబీవీ అధికారిణి భారతి తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(యు) :** సిర్పూర్(యు) మండలంలో వాడవాడలా జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపీడీ వో కృష్ణారావు, ఎంఈవో కుడ్మేత సుధాకర్,ఎస్సై రామకృష్ణ, సహకార సంఘం చైర్మన్ కేంద్రే శివాజీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు, కాంగ్రెస్ నాయకుడు ఆత్రం దౌలత్‌రావు కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు తదిరులు పాల్గొన్నారు.

**కౌటాల :** కౌటాల మండలంలో స్వాతంత్ర్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దాద్ ప్రమోద్, సీఐ సంతోష్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఎంఈవో హనుమంతు, ఏవో ప్రేమలత, డాక్టర్ శ్రీకాత్, ఏపీఎం వినేష్ తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపలి :** చింతలమానేపలి మండల వ్యాప్తంగా జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ దౌలత్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎఫ్ఆర్వో సుభాష్, ఎస్సై నరేష్, ఐకేపీ ఏపీఎం మోహన్‌లాల్, ఎంఈవో జయరాజు తదితరలు జెండాలను ఎగురవేశారు.

**పెంచికలపేట :** పెంచికలపేట మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో ఆల్బర్ట్, ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్, ఎస్సై అనీల్‌కుమార్, ఏఈవో మనీషా, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

**కెరమెరి :** కెరమెరి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో అంజద్‌పాషా, ఎస్సై మధుకర్, ఏవో యుగేందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మత్‌అలీ, ఐకేపీ ఏపీఎం ముక్తేశ్వర్, ఎంఈవో ప్రకాష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కుసుమ్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు కలాం తదితరులు పాల్గొన్నారు.

**దహెగాం :** దహెగాం మండల వ్యాప్తంగా జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ మునావర్‌షరీఫ్, ప్రత్యేకాధికారి సజీవన్, ఎస్సై విక్రమ్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి గౌడ్, కేజీబీవీ ఎస్‌వో జ్యోతి, ఐకేపీ ఏపీఎం ప్రకాష్, డాక్టర్ అశ్విని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కిషన్‌రావు, ఏఈవో వంశీ పాల్గొన్నారు.

**సిర్పూర్(టి) :** సిర్పూర్(టి) మండలంలో వాడవాడలా జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రహీముద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్సై కమలాకర్, సహకార సంఘం చైర్మన్ బాపు, ఏవో గిరీష్, ఎంఈవో వేణుగోపాల్‌రావు పాల్గొని జెండా ఎగురవేశారు.

# నిందితుని ఆచూకీ తెలిపిన వారికి నగదు బహుమతి

## మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డ వ్యక్తి చిత్రాన్ని విడుదల చేసిన డీఎస్పీ



**ఆదిలాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** ఈనెల 8వ తేదీన ఉదయం పట్టణంలోని ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు, స్థానిక ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ గుండా పర్లి వైద్యనాథ్ ట్రైన్ లో పరారైన విషయం సిసిటీవీ ఆధారంగా జిల్లా పోలీసు యంత్రాంగం గుర్తించి, శుక్రవారం నిందితుడి అన్వేషణలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి మరియు పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు మరియు నిందితుని అన్వేషణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం నిందితుని ఫోటో మరియు వివరాలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించింది. నిందితుని ఆచూకీ తెలిపిన వారికి జిల్లా పోలీసు యంత్రాంగం తరపున భారీ ఎత్తున నగదు బహుమతి ఇవ్వబడును, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. సమాచారం అందించిన వలసిన నంబర్లను పోస్టర్లలో విడుదల చేయడం జరిగిందని. ఆదిలాబాద్ డిఎస్పి 8712659914, ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ 8712659918, టూ టౌన్ సిఐ 8712659920, సిసిఎస్ ఇన్స్పెక్టర్ 8712659965 నంబర్లకు వివరాలను అందజేయాలని తెలిపారు. సీసీటీవీలో ఆధారంగా గుర్తించిన నిందితుని ఎత్తు దాదాపు 5.4 అడుగులుగా ఉంటుందని, మరాఠీ భాషను మాట్లాడే వ్యక్తిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిందితుని పట్టుకోవడానికి 6 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, మహారాష్ట్ర తెలంగాణ లలో అన్వేషణ ప్రారంభించడం జరిగింది, సాధ్యమైనంత త్వరలో నిందితుని పట్టుకునే ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. వన్‌టౌ సీఐ బి సునీల్ కుమార్, టూ టౌన్ సీఐ కె నాగరాజు,రూరల్ ఎస్ఐ వి విష్ణువర్ధన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పరేడ్‌కు ప్రాతినిధ్యం వహించిన ఏఎస్పీ

**ఆసిఫాబాద్, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** హైదరాబాద్ గోల్కొండలో నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో పరేడ్‌కు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ప్రాతినిధ్యం వహించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ వేడుకలకు ఏఎస్పీ పరేడ్ బాధ్యతలు నిర్వహించారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 గ్రౌండ్ లో శుక్రవారం మురళి క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న క్రికెట్ పోటీలను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. యువత క్రీడల వైపు మళ్ళితే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆడి మరింతగా రాణించాలని సూచించారు. ఎం ఎం సి సి క్రికెట్ అకాడమీ, వి ఎస్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ టీంలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఎమ్మెల్యే వినోద్ వెంట టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కాసిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నం ప్రదీప్, నాయకులు దావ రమేష్, శ్యామ్ తదితరులు ఉన్నారు.



## ఉత్తమ సేవలకు ప్రశంసా

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** రామగుండం పోలీస్ కమిషనరేట్ లో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేస్తున్న బెల్లంపల్లికి చెందిన మామిడి రాజన్నకు శుక్రవారం 79వ స్వాతంత్ర వేడుకల్లో భాగంగా రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో సిపి అంబర్ కిషోర్ ఝా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఎస్సై రాజన్న పౌర సేవలు ఉత్తమ విధులు నిర్వహించినందుకు అతనికి పోలీసు శాఖ తరపున ప్రశంసా పత్రాన్ని అందించారు. సిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా ఆనందాన్నిచ్చిందని, ప్రశంసా పత్రాన్ని అందుకోవడం వల్ల పోలీసు శాఖలో తన బాధ్యత మరింత పెరిగిందని ఎస్సై రాజన్న తెలిపారు.



# బెల్లంపల్లిలో వాడవాడలా జెండా పండుగ

## పోలీసులకు ప్రశంస పత్రాలు అందజేసిన సబ్ కలెక్టర్ మనోజ్

**బెల్లంపల్లి, ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. వాడవాడలా పంద్రాగస్టు సంబరాలు మార్మోగాయి. ప్రభుత్వ ప్రైవేటు, గనులు డిపార్ట్మెంట్లు, కార్మిక సంఘాల కార్యాలయలపై త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ ఎల్ కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయంలో రవి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బెల్లంపల్లి హెడ్ క్వార్టర్ లో ఆర్ ఐ సంపత్ జెండా ఆవిష్కరించారు. సీపీఐ, సిపిఎం, బిజెపి, ఏఐటీయూసీ, సిఐటియు, టిఎన్టియుసి, టీబీజీకేఎస్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు.

**పోలీసులకు ప్రశంస పత్రాలు అందజేత..**

స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పోలీసుకి ప్రశంస పత్రాలు అందజేశారు. తాండూరు మండలం నర్సాపూర్ లో గర్భిణీ వాగు దాటించి



సకాలంలో ఆసుపత్రికి పంపించినందుకు తాండూర్, మాదారం ఎస్సైలు కిరణ్, సౌజన్య, పోలీసులు, 108 సిబ్బంది, అంగన్వాడీలకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.

**గనులపై పంద్రాగస్టు వేడుకలు..**

శాంతిఖని, సింగరేణి ఏరియా ఆసుపత్రి లో స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. డివై సీఎమ్ఓ మధుకర్, శాంతిఖని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా జెండావిష్కరించారు. ఏఐటీయూసీ, ఐఎన్టియూసీ, టీబీజీకేఎస్ సిఐటీయూ నాయకులు జండా విష్కరణ చేసి స్వాతంత్ర వేడుకలు జరిపారు.